తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
jayabheridaily.com
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 156
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
శనివారం, 30-12-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889




# కాంగ్రెస్ క్రౌడ్ ఫండింగ్ కు 8 కోట్లు

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన క్రౌడ్ ఫండింగ్ కు అన్యూహ స్పందన వస్తోంది. దేశవ్యాప్తంగా ప్రజలు విరాళాలు ఇస్తున్నారు. డొనేట్ ఫర్ దేశ్ పేరుతో ప్రారంభించిన క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమానికి ఇప్పటి వరకు ఎనిమిదిన్నర కోట్లు ఇచ్చారు. అయితే టాప్ ప్లేస్ లో తెలంగాణ నిలిచినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. గురువారం వరకు ఒక్క తెలంగాణ నుంచే కోటి 38 లక్షల విరాళం వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ క్రౌడ్ఫండింగ్ డొనేషన్ డాష్బోర్డు వెల్లడించింది. ఈ నెల 18 నుంచి కాంగ్రెస్ పార్టీ డోనేట్ ఫర్ దేశ్ పేరుతో విరాళాలను సేకరిస్తోంది. అన్ని ప్రాంతాల ప్రజలు ఆన్ లైన్ లో విరాళాలను చెల్లిస్తున్నారు. ఇప్పటి వరకు రూ.8,57,71,985 వచ్చాయి. అందిన విరాళాలను ఏ రోజుకారోజు కాంగ్రెస్ పార్టీ వెబ్ సైట్ లో అప్ డేట్ చేస్తోంది. అత్యధిక విరాళాలు అందజేసిన రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. 28వ తేదీ వరకు రూ.1,38,46,450 అందినట్టు కాంగ్రెస్ పార్టీ క్రౌడ్ఫండింగ్ డొనేషన్ డాష్బోర్డు తెలిపింది. తెలంగాణ మొదటి స్థానంలో ఉంటే మహారాష్ట్ర రెండో స్థానంలో నిలిచింది.

# షా... మార్క్ వార్నింగ్



**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 29:**

తెలంగాణలో లోక్ సభ సిట్టింగ్ ఎంపీలు అదే స్థానంలో పోటీ చేసేందుకు కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్ర నేత అమిత్ షా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే, నాలుగు ఎంపీ స్థానాలు మినహా మిగిలిన స్థానాల్లో పార్టీ పరిస్థితిపై కూడా ఆయన ఆరా తీశారు. పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. అసెంబ్లీ ఫలితాలపై సమీక్ష, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర, అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట అంశాలపై భేటీలో చర్చించారు. ఎన్నికల ఫలితాలపై సమీక్ష సందర్భంగా సమావేశం వాడీవేడీగా సాగినట్లు తెలుస్తోంది. వర్గ విభేదాల వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయామని రాష్ట్ర బీజేపీ ముఖ్య నేతలకు అమిత్ షా వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో విభేదాలు పక్కన పెట్టి అంతా సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ పార్టీకి నష్టం చెయ్యొద్దని చెప్పారు. 'అసెంబ్లీ ఎన్నికల

మిగతా 2 లో

# పెండింగ్ చలాన్లకు భారీ స్పందన



**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 29**

క్రిస్మస్, న్యూఇయర్కి షాపుల్లో డిస్కౌంట్ పెట్టినట్టు... పెండింగ్ చలానాలు వసూలు చేసుకునేందుకు తెలంగాణ పోలీసు శాఖ డిసౌంట్ ఆఫర్ ప్రకటించింది. దీంతో పెండింగ్ చలానాలు క్లియరవుతున్నాయి. కోట్ల రూపాయల్లో ఆదాయం వచ్చి పడుతోంది. ఇప్పటికే 10కోట్ల రూపాయల మేర వసూలు అయినట్టు సమాచారం. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారికి ట్రాఫిక్ పోలీసులు చలాన్లు జారీ చేస్తుంటారు. అయితే... ఆ చలానాలు కట్టకుండా పెండింగ్ పెట్టేస్తారు వాహనదారులు. అవన్నీ రాబట్టుకునేందకు పెండింగ్ చలాన్లపై భారీ డిస్కౌంట్ ప్రకటించింది పోలీసు శాఖ. టూవీలర్లు, త్రీ వీలర్లకు 80 శాతం, బస్సులకు 90 శాతం, కార్లు, హెవీ మోటార్ వెహికిల్స్కు 60 శాతం డిస్కౌంట్ ఇచ్చింది. పెండింగ్ చలాన్లకు రాయితీ ఇవ్వడంతో.... దొరికిందే ఛాన్స్ అని... ఆలస్యం చేయకుండా చలానాలు కట్టేస్తున్నారు వాహనదారులు. ఎప్పటినుంచో కట్టకుండా పెట్టుకున్న చలానాల డబ్బు కూడా చల్లించేస్తున్నారు. వాహనదారుల నుంచి భారీగా స్పందన రావడంతో... డిస్కౌంట్ ఆఫర్ ప్రకటించిన రెండు రోజుల్లోనే రూ.10కోట్లు వసూలు అయినట్టు ప్రకటించారు.డిసెంబర్ 28వ తేదీ రాత్రి.... అంటే గురువారం రాత్రి 10:30 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 9.80 లక్షలకు పైగా చలాన్లు క్లియర్ అయ్యాయి. అత్యధికంగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 3.84 లక్షల చలాన్లకు రూ.2.90 కోట్లు, సైబరాబాద్ పరిధిలో 2.2 లక్షల చలాన్లకు రూ.1.90 కోట్లు, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 97వేల చలాన్లకు రూ.81 లక్షలు వాహనదారుల నుంచి వసూలు చేశారు. చలాన్ సైట్పై తాకిడి పెరగడంతో సర్వర్లు కూడా మొరాయిస్తున్నాయి. దీన్ని బట్టి.. పెండింగ్ చలానాల పేమెంట్లు కట్టేందుకు ఎంత స్పందన వస్తుందో అర్థమవుతోంది.
గత ఏడాది కూడా పెండింగ్ చలానాల వసూళ్ల కోసం ఇలాంటి ఆఫర్నే ప్రకటించారు. అప్పుడు కూడా పెండింగ్ చలాన్ల ద్వారా ఏకంగా 300 కోట్ల ఆదాయం

మిగతా 2 లో



# జనవరి 1 నుంచి నుమాయిష్

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 29:**

అతి పెద్ద పారిశ్రామిక ప్రదర్శన 'నుమాయిష్' కోసం భాగ్యనగరం సిద్ధమవుతోంది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జనవరి 1న 83వ 'నుమాయిష్' ప్రారంభానికి ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దేశంలోని పలు రాష్ట్రాల ఉత్పత్తులతో పాటు తెలంగాణ, ఏపీలకు చెందిన పలు ఉత్పత్తులు, ప్రభుత్వాల స్టాళ్లు ఏర్పాటు కానున్నాయి. జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకూ 'నుమాయిష్' ప్రదర్శన సాగనుంది. 1938వ సంవత్సరంలో ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ నేతృత్వంలో ప్రారంభమైన ఈ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన అప్పట్లో నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించేవారు. ఆ తర్వాత 1946లో నాంపల్లిలోనూ ఎగ్జిబిషన్ మైదానంలోని 26 ఎకరాల సువిశాల స్థలంలో నిర్వహిస్తూ వస్తున్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ

మిగతా 2 లో


# అయోధ్యధామ్ జాతికి అంకితం



**జయభేరి, లక్నో, డిసెంబర్ 29:**

ఉత్తరప్రదేశ్ అయోధ్యలోని కొత్తగా నిర్మించిన విమానాశ్రయం పేరు మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం అయోధ్య ధామ్గా నామకరణం చేశారు. అంతకంటే ముందు రోజు డిసెంబర్ 27న అయోధ్య రైల్వే స్టేషన్ పేరును అయోధ్య ధామ్ జంక్షన్గా మార్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.భారత ప్రధాని నరేంద్ర మోదీ డిసెంబర్ 30వ తేదీన అయోధ్యలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయం, రైల్వే స్టేషన్ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ప్రధాన మంత్రి కార్యాలయం ప్రకారం, అయోధ్యలోని అత్యాధునిక విమానాశ్రయం మొదటి దశను రూ. 1,450 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో

మిగతా 2 లో




# ఐఏఎస్ వర్సెస్ ఐపీఎస్

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 29:**

తెలంగాణలో మాజీ ఐఏఎస్, ఐపీఎస్ మధ్య వివాదం సంచలనం రేపుతోంది. ఇంటి వ్యవహారంలో మాజీ ఐఏఎస్, ప్రస్తుత ఐపీఎస్ పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు సీనియర్ ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్ ని సీసీఎస్ పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. కీలక వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. భన్వర్ లాల్ ఇంటి వ్యవహారంలో తాను ఎలాంటి తప్పు చేయలేదని నవీన్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. ఈ కేసు కోర్టులో ఉందని, సీసీఎస్ పోలీసులు అడిగిన సమాచారాన్ని ఇచ్చానని వెల్లడించారు. లీగల్ గానే ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. ఫోర్జరీ సంతకాలు, నకిలీ డాక్యుమెట్లతో తన ఇంటిని కాజేసేందుకు ప్రయత్నించారంటూ...మాజీ

మిగతా 2 లో

# మెదక్ నుంచి కేసీఆర్..?



**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 29:**

వచ్చే లోక్సభ ఎన్నికల్లో మెదక్ స్థానం నుంచి పోటీ చేయాలని బెడ్పై నుంచే గులాబీ బాస్ ఆలోచన చేస్తున్నారు. విశ్రాంతిలో ఉన్న ఆయన ఈమేరకు కొడుకు కేటీఆర్, అల్లుడు హరీశ్కు దిశానిర్దేశం చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి మూడో సారి ముఖ్యమంత్రి కావాలని ఆశపడ్డారు బీఆర్ఎస్ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్రావు. కానీ, గెలుపు ముంగిట బొక్కబోర్లా పడ్డారు. విజయానికి 21 సీట్ల దూరంలో ఆగిపోయారు. ప్రజలు కాంగ్రెస్కు పట్టం కట్టారు. పరాభవం నుంచి ఇంకా గులాబీ బాస్ కోలుకోలేదు. ఈ క్రమంలో ఏర్పడిన కోపం, తాపం, ఫ్రస్ట్రేషన్

మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

# కాంగ్రెస్ క్రౌడ్ ఫండింగ్ కు 8 కోట్లు

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన క్రౌడ్ ఫండింగ్ కు అన్యూహ స్పందన వస్తోంది. దేశవ్యాప్తంగా ప్రజలు విరాళాలు ఇస్తున్నారు. డొనేట్ ఫర్ దేశ్ పేరుతో ప్రారంభించిన క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమానికి ఇప్పటి వరకు ఎనిమిదిన్నర కోట్లు ఇచ్చారు. అయితే టాప్ ప్లేస్ లో తెలంగాణ నిలిచినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. గురువారం వరకు ఒక్క తెలంగాణ నుంచే కోటి 38 లక్షల విరాళం వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ క్రౌడ్ఫండింగ్ డొనేషన్ డాష్బోర్డు వెల్లడించింది. ఈ నెల 18 నుంచి కాంగ్రెస్ పార్టీ డోనేట్ ఫర్ దేశ్ పేరుతో విరాళాలను సేకరిస్తోంది. అన్ని ప్రాంతాల ప్రజలు ఆన్ లైన్ లో విరాళాలను చెల్లిస్తున్నారు. ఇప్పటి వరకు రూ.8,57,71,985 వచ్చాయి. అందిన విరాళాలను ఏ రోజుకారోజు కాంగ్రెస్ పార్టీ వెబ్ సైట్ లో అప్ డేట్ చేస్తోంది. అత్యధిక విరాళాలు అందజేసిన రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. 28వ తేదీ వరకు రూ.1,38,46,450 అందినట్టు కాంగ్రెస్ పార్టీ క్రౌడ్ఫండింగ్ డొనేషన్ డాష్బోర్డు తెలిపింది. తెలంగాణ మొదటి స్థానంలో ఉంటే మహారాష్ట్ర రెండో స్థానంలో నిలిచింది. ఆ రాష్ట్రం నుంచి రూ.1,07,62,909 అందాయి. రాజస్థాన్ నుంచి రూ. 95,76,278, హర్యానా నుంచి రూ.86.98 లక్షలు వచ్చాయి. యూపీ రూ.60.76 లక్షల విరాళంతో ఐదో స్థానంలో నిలిచింది. విరాళాల్లో తెలంగాణ టాప్ ప్లేస్ లో నిలిచినప్పటికీ...తక్కువ మంది ఎక్కువ డబ్బు చెల్లించినట్లు తెలుస్తోంది. ఎక్కువ మంది విరాళాలిచ్చిన రాష్ట్రంగా రాజస్థాన్ తొలి స్థానంలో నిలిచింది. సిక్కిం రాష్ట్రం నుంచి కేవలం 2,301 రూపాయలు మాత్రమే వచ్చాయి. దేశంలోని బలహీన వర్గాల హక్కులను కాపాడేందుకు, సమాజంలోని అసమానతలను అధిగమించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ క్రౌండ్ ఫండింగ్ సేకరిస్తున్నట్లు వెల్లడించింది. సంపన్న వర్గాలకు మద్దతుగా ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన ప్రతిపక్షంగా నిలవాలన్న కాంగ్రెస్ నిబద్ధతకు నిదర్శమని స్పష్టం చేసింది. 138 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీకి కొన్నేళ్లుగా విరాళాలు రావడం భారీగా తగ్గింది. 2024 పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ పార్టీ ఈ ప్రచార, నిధుల సమీకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. దేశ వ్యాప్తంగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజల నంచి రూ.138, రూ.1,380, రూ.13,800... చొప్పున విరాళాలు సేకరిస్తోంది. 18 ఏళ్లు పైబడిన భారతీయులెవరైనా రూ.138 మొదలు రూ.1380, రూ.13,800 ఆపై ఎంతైనా విరాళం ఇవ్వవచ్చు. 138 ఏళ్ల పార్టీ ప్రయాణాన్ని ఇది గుర్తుచేస్తుందని హస్తం పార్టీ వెల్లడించింది. ఎక్కువ మొత్తం ఇవ్వాలనుకుంటే...
కాంగ్రెస్ అఫిషియల్ వెబ్ సైట్ లోకి వెళ్లి దాతలు విరాళాలను ఇవ్వవచ్చు. ఎక్కువ మొత్తం ఇవ్వాలనుకునే వారు వెబ్ సైట్ లోకి వెళ్లి Other ఆప్షన్ ఎంచుకోవచ్చు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, జిల్లా, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు కనీసం రూ.1,380 చొప్పున విరాళం ఇవ్వాలని పార్టీ సూచించింది. ఇది దేశంలోనే అతి పెద్ద క్రౌడ్ పుల్లింగ్ ఫండ్ క్యాంపెయిన్ గా నిలవనుంది.

# షా... మార్క్ వార్నింగ్

ఫలితాలు నిరాశ పరిచాయి. నేతల మధ్య గ్యాప్ దెబ్బతీసింది. 30 సీట్లు వస్తాయని ఆశించినా ఫలితం కనబడలేదు. లోక్ సభ ఎన్నికల్లో ఇది రిపీట్ కాకూడదు. లోక్ సభ ఎన్నికల్లో అంతా సమన్వయంతో పని చేయాలి. రాష్ట్రం నుంచి అత్యధిక ఎంపీ సీట్లు గెలిచేందుకు కృషి చేయాలి. సిట్టింగ్ ఎంపీలకే మరోసారి అవకాశం కల్పిస్తాం. మిగిలిన చోట్ల సర్వేల ఆధారంగా అవకాశం కల్పిస్తాం. ఈసారి అభ్యర్థులను త్వరగా ప్రకటిస్తాం.' అని పేర్కొన్నారు. సిట్టింగ్ ఎంపీలకు ఓకే చెప్పిన నేపథ్యంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ బరిలో బండి సంజయ్, నిజామాబాద్ లోక్ సభ నుంచి ధర్మపురి అర్వింద్ పోటీ చేయనున్నారు. అంతకు ముందు ఆయనకు శంషాబాద్ ఎయిర్ పోర్టులో కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల రాజేందర్ స్వాగతం పలికారు.బీజేపీ శాసనసభ పక్ష నేత ఎంపికపైనా అమిత్ షా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో ఫ్లోర్ లీడర్ గా బీసీ ఎమ్మెల్యేనే ఉంటే బాగుంటుదనే ఆయన అభిప్రాయపడ్డట్లు సమాచారం. అయితే, ఈ రేసులో బీసీ ఎమ్మెల్యేలు రాజాసింగ్, పాయల్ శంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ రెడ్డి సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలనుకుంటే ఏలేటి మహేశ్వరరెడ్డి, కాటిపల్లి వెంకటరమణా రెడ్డి రేసులో ఉండే అవకాశం ఉంది.

# జనవరి 1 నుంచి నుమాయిష్

ద్వారా నిర్వహిస్తున్న 'నుమాయిష్' కార్యక్రమానికి దేశ, విదేశాల్లో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తయారు చేసిన ఉత్పత్తులకు విస్తృత ప్రచారం లభించడం సహా, వాటి విక్రయాలకు సైతం ఈ ఈవెంట్ కేంద్రంగా నిలుస్తోంది. ప్రతి ఏడాది దాదాపు 25 లక్షల మంది సందర్శకులు ఎగ్జిబిషన్ ను సందర్శిస్తారు'నుమాయిష్' ఎగ్జిబిషన్ లో అన్ని రకాల వస్తువులు ఒకే చోట లభ్యమవుతాయి. నగరంలో దొరకని పలు రాష్ట్రాలకు చెందిన ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. దుస్తులు, మంచాలు, కిచెన్ సామాగ్రి, వివిధ రకాల దుప్పట్లు, కశ్మీరీ డ్రై ఫ్రూట్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు, కొత్త తరహా ఫర్నీచర్స్, మల్టీ పర్పస్ ఉపకరణాలు అందుబాటులో ఉంటాయి. వీటితో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ స్టాల్స్, ఫుడ్ కోర్టులు, సందర్శకులను అలరించేందుకు అమ్యూజ్మెంట్ పార్క్ ఇలా అన్నీ ఎగ్జిబిషన్ లో కొలువుదీరనున్నాయి. ఇప్పటికే దాదాపు స్టాళ్ల కేటాయింపులు పూర్తి కాగా, పలు స్టాళ్ల నిర్మాణానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.ఎగ్జిబిషన్ ను సందర్శించే వారి కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తోంది. ఎగ్జిబిషన్ కు వచ్చే వారిని గోషామహల్, అజంతా గేట్, గాంధీభవన్ గేట్ల వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి లోపలికి అనుమతిస్తారు. టికెట్ ధర రూ.40గా నిర్ధారించారు. వినోదాత్మకమైన పలు విభాగాలు అందుబాటులో ఉంటాయి. ఎగ్జిబిషన్ కు వచ్చే సందర్శకుల కోసం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆహ్లాదకర వాతావరణంలో అందరూ మెచ్చేలా 'నుమాయిష్' సాగుతుందని ఎగ్జిబిషన్ సొసైటీ కోశాధికారి ఏనుగుల రాజేందర్ కుమార్ తెలిపారు. 33 సబ్ కమిటీల ద్వారా ఎగ్జిబిషన్ విజయవంతంగా కొనసాగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సబ్ కమిటీల ప్రతినిధులు తగిన చర్యలు తీసుకుంటారని సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్యేందర్ చెప్పారు. ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విద్యా రంగ వ్యాప్తికి కృషి చేస్తున్నామని ఎగ్జిబిషన్ కార్యదర్శి బి.హన్మంతరావు చెప్పారు. ముఖ్యంగా మహిళా కళాశాలలు, పాలిటెక్నిక్, ఫార్మసీ, ఇంజినీరింగ్, డిగ్రీ, ఐటీఐ కళాశాలలను స్థాపించి విద్యా వ్యాప్తికి నిరంతరం పాటు పడుతున్నామని పేర్కొన్నారు.

# మెదక్ నుంచి కేసీఆర్..?

కారణంగా ఇటీవల ఆయన బాత్రూంలో జారిపడ్డారు. తుంటి ఎముక డ్యామేజ్ కావడంతో శస్త్ర చికిత్స చేసుకుని బెడ్ రెస్ట్ తీసుకుంటున్నారు. చింత చచ్చినా.. పులుపు చావదు అన్నట్లు.. పరాభవం ఎదురైనా బీఆర్ఎస్ బాస్తోపాటు ఆయన కొడుకు, అల్లుడిలో మాత్రం అహంకారం తగ్గలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఓటమిని జీర్ణించుకోలేక.. అసహనం.. ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ఈ క్రమంలో లోక్సభ ఎన్నికలు రానే వస్తున్నాయి.వచ్చే లోక్సభ ఎన్నికల్లో మెదక్ స్థానం నుంచి పోటీ చేయాలని బెడ్పై నుంచే గులాబీ బాస్ ఆలోచన చేస్తున్నారు. విశ్రాంతిలో ఉన్న ఆయన ఈమేరకు కొడుకు కేటీఆర్, అల్లుడు హరీశ్కు దిశానిర్దేశం చేస్తున్నారు. లోక్సభ ఎన్నికల్లో ఎక్కడెక్కడ ఎవరిని బరిలో నిలపాలి, విజయానికి ఎలా ముందుకు సాగాలి, ఓటమి నుంచి ఎలా తప్పించుకోవాలని అని సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన గజ్వేల్కు రాజీనామా చేసి.. మెదక్ నుంచి పోటీ చేసి లోక్సభలో అడుగు పెట్టాలని భావిస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసిన ఈటల రాజేందర్ సీఎంగా ఉన్న కేసీఆర్పై గజ్వేల్ నుంచి పోటీ చేశారు. కానీ, విజయం సాధించకపోయినా ఒక దశలో కేసీఆర్ వెన్నులు వణుకు పుట్టించారు. కామారెడ్డిలో మాత్రం కేసీఆర్ ఓటమి నుంచి తప్పించుకోలేదు. ఈ నేపథ్యంలో వచ్చే లోక్సభ ఎన్నికల్లో కేసీఆర్ను గెలిపించేందకు అల్లుడు హరీశ్ రంగంలోకి దిగారు. ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. మామ బెడ్పై ఉన్నందున.. ఆయన తరఫున క్షేత్రస్థాయిలో క్యాడర్ను కార్యోన్ముఖులను చేస్తున్నారు. ప్రజలు పొరపాటున కాంగ్రెస్కు ఓటేశారని, వచ్చే లోక్సభ ఎన్నికల్లో మనమే ఎక్కువ సీట్లు సాధిస్తామని కేడర్లో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. తద్వారా బరిలో కేసీఆర్ ఉండబోతున్నారన్న సంకేతాలను పార్టీ శ్రేణులకు ఇస్తున్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకే ప్రజా పాలన

✍ జయభేరి, డిసెంబర్ 29:



ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందచేసేందుకే ప్రజాపాలన ముఖ్య ఉదేశ్యం అని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. మేడ్చల్ మండలంలో పర్యటించిన కలెక్టర్..అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యతో కలిసి ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ముందుగా మేడ్చల్ మండంలోని 7, 23 వార్డులు, గౌడవెల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆరు గ్యారంటీల ఫలాలను అందించేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలవారీగా పూర్తిస్థాయి చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ 2024 వరకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే సంబంధిత రీసోర్స్ పర్సన్లు, సిబ్బంది అందచేసిన దరఖాస్తులను పూరించి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలని సూచించారు. దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారమ్లో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఈ సందర్భంగా మొదటిరోజైన గురువారం ప్రజాపాలన లో ఎన్ని దరఖాస్తులు స్వీకరించారు అలాగే శుక్రవారం ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తులకు అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఫొటోలు తదితరాలు జత చేశారా అనే విషయాన్ని సంబంధిత అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించాల్సిందిగా సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వంద మంది కంటే ఎక్కువగా ఉన్నట్లయితే మరో కౌంటర్ కూడా ఏర్పాటు చేయాలని ఈ విషయంలో సంబంధిత ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాల్సిందిగా వివరించారు. ప్రజాపాలన గ్రామసభలో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎంతో జాగ్రత్తగా ఉండాలని ఏమాత్రం పొరపాట్లు చోటు చేసుకున్నా ప్రజలకు ప్రభుత్వ పథకాలు దూరమవుతాయని, దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కలెక్టర్ గౌతమ్ అధికారులకు, సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కొందరు దరఖాస్తుదారులు కొన్ని సందేహాలను జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకురాగా వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ఖర్చు వివరాలు వెల్లడించాలి..

✍ జయభేరి, డిసెంబర్ 29 :

అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను రీకన్సిలేషన్ చేసి కేంద్ర ఎన్నికల కమీషన్ కు సమర్పించడం జరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు నియమించబడిన కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాష్ మీనా, మరియు నాగ్వీ బలాసాహెబ్ బాపురావు లు పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సహకార అధికారి, జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి ఆర్.శ్రీనివాస మూర్తి తో కలిసి గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, ప్రతినిధులతో సమావేశమై ఎన్నికల ఖర్చుల వివరాలను పరిశీలించారు. అభ్యర్థులు ఎన్నికల వ్యయాన్ని వారు నామినేషన్ వేసిన తేదీ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 3 వ తేదీ వరకు అయిన ఫైనల్ ఖర్చు వివరాలను 30 రోజుల్లో సమర్పించాలని, వాటిని పరిశీలించి కేంద్ర ఎన్నికల కమీషన్ కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి అభ్యర్థులు తమ పూర్తి తుది ఖర్చుల వివరాలను నిర్ణిత సమయంలోగా అందచేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఐదు నియోజక వర్గాలకు చెందిన అసిస్టెంట్ అబ్జర్వర్లు నాగేశ్వరరావు, శ్రీనివాసరాజు, ఆంజనేయులు, రామచంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.







# ప్రజాపాలనలో దరఖాస్తుల వెల్లువ



✍ జయభేరి, డిసెంబర్ 29 :

ప్రజా పాలన కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుందని తుంకుంట మున్సిపల్ కమిషనర్ జేతురాం నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2వ రోజు మున్సిపల్ పరిధిలోని 16 వార్డులో 20 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు, ఇందులో 1801 అభయహస్తం దరఖాస్తులు, 190 రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. అర్హులందరికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన వెల్లడించారు.

# సూతరిగుడాలో నీటి సమస్యను తీర్చాలి

**మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేసిన మల్లేష్ ముదిరాజ్**



✍ జయభేరి, మేడ్చల్ :

కలుషిత నీటితో సూతరిగుడా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్ అన్నారు. సూతరిగుడాలో నీటి సమస్యను తీర్చాలని కోరుతూ శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి సూతరిగుడా గ్రామానికి గోదావరి నీరు సరఫరా లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. గోదావరి నీటికి బదులుగా బోర్ వాటర్ సరఫరా చేయడం వల్ల ఆ నీటిని త్రాగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. సూతరిగుడా చెరువుకు పక్కనే ఉన్న సిఎంఆర్ కళాశాలకు చెందిన డ్రైనేజీ నీరు ఎలాంటి శుద్ధి చేయకుండా చెరువులోకి వదలడంతో చెరువులో నీరు కలుషితమై బోర్ వాటర్ లో కలుస్తున్నాయని దింతో ప్రజలకు సరఫరా చేస్తున్న నీరు కూడా కలుషితం అవుతుందని దీనిపై మున్సిపల్ కమిషనర్ స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చాలని మల్లేష్ ముదిరాజ్ కోరారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

# అయోధ్యధామ్ జాతికి అంకితం

అభివృద్ధి చేశారు. విమానాశ్రయ టెర్మినల్ భవనం 6,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. ఇది ఏటా సుమారు 10 లక్షల మంది ప్రయాణికులకు సేవలను అందించడానికి సిద్ధం అయ్యింది.అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనం నిర్మాణం శ్రీరామ మందిర ఆలయ నిర్మాణ శైలిని ప్రతిబింబిస్తుంది. అయోధ్య విమానాశ్రయం టెర్మినల్ భవనంలో ఇన్సులేటెడ్ రూఫింగ్ సిస్టమ్, LED లైటింగ్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, ఫౌంటైన్లతో ల్యాండ్స్కేపింగ్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, మురుగునీటి శుద్ధి కర్మాగారం, సోలార్ పవర్ ప్లాంట్ వంటి వివిధ సౌకర్యాలు ఉన్నాయి.పునరాభివృద్ధి చెందిన అయోధ్య రైల్వే స్టేషన్ మొదటి దశను రూ.240 కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి చేశారు. అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్ అని పిలువబడే మూడు అంతస్తుల ఆధునిక రైల్వే స్టేషన్లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుడ్ ప్లాజా, పూజ అవసరాల కోసం దుకాణాలు, క్లోక్ రూమ్, పిల్లల సంరక్షణ గది, వెయిటింగ్ హాల్ వంటి అన్ని ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి.ఇదిలావుంటే, అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. జనవరి 22న రామమందిర ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమం జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇందులో పాల్గొంటారు. దీంతో పాటు పలువురు నేతలు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

# పెండింగ్ చలాన్లకు భారీ స్పందన

సమకూరింది. కాగా.. ఈ ఏడాది కూడా సుమారు 2 కోట్ల చలానాలు పెండింగ్లో ఉండటంతో.. మరోసారి పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ప్రకటించారు. డిసెంబర్ 26ను ఈ ఆఫర్ ప్రారంభించారు. జనవరి 10వ తేదీ వరకు డిస్కౌంట్తో పెండింగ్ చలానాలు కట్టే అవకాశాన్ని ట్రాఫిక్ పోలీసులు కల్పించారు. ఇంకెందుకు ఆలస్యం... మీకు చలానాలు ఉంటే... ఆలస్యం చేయకండి.. మంచి కాలం మించినా దొరకదు అని... త్వరపడండి... పెండింగ్ చలానాల పేమెంట్లు క్లియర్ చేసుకోండి. అయితే... ఒక్కమాట.... పెండింగ్ చలాన్లపై మాత్రమే ఈ ఆఫర్ ప్రకటించారు. అంటే... ఈ డిస్కౌంట్ కేవలం డిసెంబర్ 25వ తేదీకి ముందు పడిన చలానాలకు మాత్రమే వర్తిస్తుంది. ఆ తర్వాత పడిన చలానాలు 100 శాతం కట్టాల్సిందే అని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

# ఐఏఎస్ వర్సెస్ ఐపీఎస్

ఐఏఎస్ అధికారి భన్వర్ లాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. భన్వర్ లాల్ భార్యత మనిలాల్ ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ కు చెందిన ఓర్సు సాంబశివరావు, ఆయన భార్య రూపా డింపుల్ పై సెప్టెంబరు 17న సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనేక వివరాలు సేకరించిన తర్వాత ఈ నెల 22న ఓర్సు సాంబశివరావు, రూపా డింపుల్ ను అరెస్టు చేశారు. ఇదే కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి, తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ జాయింట్ డైరెక్టర్ నవీన్ కూమార్ ను సీసీఎస్ పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. 8 గంటల పాటు ప్రశ్నించి, వివరాలు సేకరించారు. తెలంగాణ ఎన్నికల సంఘం అధికారిగా పని చేసిన భన్వర్ లాల్ కు జూబ్లీహిల్స్ లో ఓ భవనం ఉంది. ఓర్సు సాంబశివరావు అనే వ్యక్తితో 2014లో తన ఇంటికి సంబంధించి అగ్రిమెంట్ చేసుకున్నారు. ఐదేళ్ల పాటు రెంటల్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. భన్వర్ లాల్, ఓర్సు సాంబశివరావు మధ్య రెంటల్ అగ్రిమెంట్ 2019లో ముగిసిపోయింది. అగ్రిమెంట్ ముగిసినా తన ఇంటిని అప్పగించలేదంటూ భన్వర్ లాల్ కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోర్జరీ సంతకాలు, నకిలీ పత్రాలతో తన ఇంటిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు పేర్కొన్నారు. వారికి సీనియర్ ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్ సహకరించాలని పోలీసులకు తెలిపారు. భన్వర్ లాల్ కుటుంబసభ్యుల ఫిర్యాదుతో సీసీఎస్ పోలీసులు విచారణ చేపట్టారు. డాక్యుమెంట్లు, ఫోర్జరీ సంతకాలు పరిశీలించి...తప్పుడు పత్రాలుగా తేల్చారు. ఈ నెల 22న ఓర్సు సాంబశివరావు, రూపా డింపుల్ ను అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న ఐపీఎస్ నవీన్ కుమార్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మాజీ ఐఏఎస్ అధికారి భన్వర్ లాల్ ఇంటిని కాజేసేందుకు ఓర్సు సాంబశివరావు, రూపా డింపుల్ వ్యవహరించారని, వారికి సీనియర్ ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్ సహకారం అందించినట్లు సీసీఎస్ పోలీసులు అనుమానిస్తున్నారు. భన్వర్ లాల్ సంతకాన్ని ఫోర్జరీ చేశారని, తప్పుడు డాక్యుమెంట్లు తయారు చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. తన తండ్రిని అన్యాయంగా కేసులో ఇరికించారని, ఐపీఎస్ నవీన్ కుమార్ కొడుకు సాకేత్ అన్నారు. సంబంధం లేకపోయినా అదుపులోకి తీసుకొనా విచారించారని, భన్వర్ లాల్ ఇంటి వ్యవహారం కోర్టులో నడుస్తోందని స్పష్టం చేశారు. తన తండ్రికి పదోన్నతి వచ్చే సమయంలో కావాలనే కేసుల్లో ఇరికిస్తున్నారని, సీసీఎస్ పోలీసుల తీరుపై కంటెంప్ట్ ఆఫ్ కోర్టు వేస్తామని హెచ్చరించారు.

# న్యూ ఇయర్ పై కరోనా ఎఫెక్ట్

హైదరాబాద్, డిసెంబర్ 29:

దేశవ్యాప్తంగా కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలోనూ ఆ ప్రభావం కనిపిస్తోంది. ఓ వైపు నూతన సంవత్సర వేడుకలకు నగరం సిద్ధమవుతున్న వేళ.. మరోవైపు తరుముకొస్తున్న కరోనా మహమ్మారి అటు నగరవాసులతో పాటు న్యూ ఇయర్ ఈవెంట్ల నిర్వాహకులనూ ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే.. దేశ వ్యాప్తంగా 4వేలకు పైగా కరోనా యాక్టివ్ కేసులు నమోదు కాగా.. అందులో 100కు పైగా కొత్త వేరియంట్ Jn1 కేసులు ఉన్నాయి. అయితే.. తెలంగాణలో కరోనా JN1 కేసులపై క్లారిటీ రాకపోయినా.. పాజిటివ్ కేసులు మాత్రం రోజురోజుకీ పెరుగుతున్నాయి. తెలంగాణలో ఇప్పటివరకు 60కి పైగా యాక్టివ్ కేసులు నమోదు అయ్యాయి. కేసుల పెరుగుదలపై వైద్య ఆరోగ్యశాఖ ప్రజలను, అధికారులను అప్రమత్తం చేస్తోంది. అటు.. ప్రజలు కూడా గత అనుభవాల దృష్ట్యా.. పెరుగుతున్న కరోనా కేసులతో ముందుగానే అలెర్ట్ అవుతున్నారు. దాంతో.. మరో మూడు రోజుల్లో జరగనున్న న్యూ ఇయర్ వేడుకలపై కరోనా ఎఫెక్ట్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.హైదరాబాద్లో న్యూ ఇయర్ వేడుకలు ఏటా అట్టహాసంగా జరుగుతాయి. దానికి అనుగుణంగానే.. ఈ ఏడాది కూడా హైదరాబాద్తో పాటు తెలంగాణలోని పెద్ద నగరాల్లోనూ న్యూ ఇయర్ ఈవెంట్లకు ప్లాన్ చేశారు నిర్వాహకులు. ఈవెంట్లకు సంబంధించిన టికెట్లు సైతం బుక్ చేసుకున్నారు జనాలు. కానీ.. పెరుగుతున్న కరోనా కేసులతో ఈవెంట్లకు వెళ్లాలా? వద్దా? అన్న ఆలోచనలో పడ్డారు. ఈవెంట్లలో ఎంజాయ్ చేయాలని ఉన్నప్పటికీ.. జన సందోహంలోకి వెళ్తే ఎలాంటి ముప్పు వాటిల్లుతుందోనని భయపడుతున్నారు. న్యూ ఇయర్ వేడుకలకు వెళ్లకపోతే జోష్ మిస్ అవుతామని అనుకుంటున్నప్పటికీ.. కరోనా కేసులు పెరుగుతుండడంతో సందిగ్ధంలో పడుతున్నారు. ఈవెంట్లకు వెళ్లి కరోనా బారిన పడడం కంటే వేడుకలకు దూరంగా ఉండడం బెటర్ అని అనుకుంటున్నారు మరి కొందరు.మరోవైపు... న్యూ ఇయర్ వేడుకలపై హైదరాబాద్ పోలీసులు ఆంక్షలు విధించారు. రాత్రి ఒంటిగంట లోపు వేడుకలు ఆపాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పబ్లు, బార్లలో డ్రగ్స్ వాడితే సీరియస్గా యాక్షన్ తీసుకుంటామన్నారు. డ్రంకెన్ డ్రైవ్లో పట్టుబడితే పదివేల జరిమానా లేదంటే ఆరు నెలల జైలుశిక్ష ఉంటుందని ఇప్పటికే హైదరాబాద్ సీపీ శ్రీనివాస్రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. కొన్ని పరిమితులతోపాటు మార్గదర్శకాలు జారీ చేశారు హైదరాబాద్ పోలీసులు.

jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
జనరల్ న్యూస్
శనివారం
30.12.2023


# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

**జయభేరి, ఉప్పల్ :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన' 6 గ్యారంటీలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా కాప్రా డివిజన్ సాయి రాం నగర్ బస్తీ దవాఖాన వద్ద ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6 గ్యారంటీ కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది అని నేటి నుంచి జనవరి 6 వరకు వార్డుల్లో ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నారు. DE స్థాయి అధికారి ఆధ్వర్యంలో నాలుగు బృందాలను నియమించారు. వారి నేతృత్వంలో పథకాలకు సంబంధించిన వివిధ శాఖల మండల అధికారులు సభ్యులుగా ఉంటారని వారి నేపథ్యంలో సౌకర్యవంతంగా ఉండేలా షెడ్యూల్ రూపకల్పన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## కాలనీలలో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, కాప్రా :**

కాప్రా డివిజన్ చంద్రపురి కాలనీ, చంద్రపురి ఎక్స్టెన్షన్, కృపా విల్లాస్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో BRS నాయకులు బైరి నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు భద్రయ్య, దామోదర్, మధుకర్ నాయుడు, నాగేశ్వర్ రావు, సంతోష్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన అభయా హస్తం దరఖాస్తుల స్వీకరణ

**జయభేరి, ఘట్ కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎస్టీ కమ్యూనిటీ హాల్లో ప్రజా పాలన అభయా హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. శుక్రవారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎస్టీ కమ్యూనిటీ హాల్లో ప్రజా పాలన అభయా హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ ను పరిశీలించరు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోచారం మున్సిపల్ పరిధిలోని 18 కేంద్రాల వద్ద 1860 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు బాలరాజు, రాజు, సంపత్, వనజ తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యము మీ శరీరానికే గాని మీలో ఉన్న మేధస్సుకు కాదు

**జయభేరి, కాప్రా :**

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగవైకల్యము మీ శరీరానికే గాని మీలో ఉన్న మేధస్సుకు కాదు గొప్ప వాళ్ళు ఎందరో సమాజంలో ఉన్నారు మీరు ఎప్పుడు అధైర్య పడకుండా ముందుకు నడవాలని మీరు కూడా చట్టసభల్లో చట్టాలు చేసే స్థాయికి మీరు ఎదగాలని నేను ఆకాంక్షిస్తున్నాను అని ఆయన అన్నారు. అనంతరం వికలాంగులకు బ్లాంకెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య, BRS గ్రేటర్ నాయకుడు సాయి జెన్ శేఖర్, వికలాంగుల సంక్షేమం సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సైనిక్ పూరి లో కాప్రా సర్కిల్ కి చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కి సంబంధించిన చెక్కులు MRO తో కలిసి పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

**జయభేరి, కాప్రా**




## క్రికెట్ మ్యాచ్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, కాప్రా :**

LB స్టేడియం లో ఇంటర్నేషనల్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ హాప్ కప్ టోర్నమెంట్ జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్రికెట్ మ్యాచ్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి మ్యాచ్ లు నిర్వహించడం వల్ల శారీరకంగా దృఢంగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేశ్, రాజశేఖర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి



**జయభేరి, ఘట్ కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని పలు కేంద్రాల వద్ద ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన కమిషనర్, సంచాలకులు పురపాలక పరిపాలన (CDMA) దాసరి హరిచందన ఐఏఎస్. గురువారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగుడా, రాజీవ్ గృహకల్పల లోని కేంద్రాల వద్ద ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం లోని ఏర్పాట్లను పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ జాన్ సామ్సన్, మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యనాయక్, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్స్ నల్ల వెల్లి లక్ష్మీశేకర్ ముదిరాజ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బైర హైమఐలయ్య, అకిటి శైలజ బల్ రెడ్డి, మెట్టు బల్ రెడ్డి, బలగొని వెంకటేశ్ గౌడ్, గొంగల్లా మహేశ్, నార్రి దాన లక్ష్మి కాషయ్యా, చింతల రాజశేఖర్, బేజ్జాంకి హరిప్రసాద్, సుర్వి రవీందర్, అబ్బవతి సరితా స్వామి, మోటు పల్లి పోచమ్మ శ్రీనివాస్, సుర్వి సుధా లక్ష్మి శ్రీనివాస్, బద్దం మమత జగన్ మోహన్ రెడ్డి, కొ ఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలి, దాసరి శంకర్ వివిధ పార్టీల నాయకులూ తదితరులు పాల్గొన్నరు.

## పేద ప్రజల శ్రేయస్సు.. సంక్షేమం కోసం అభయ హస్తం

**జయభేరి, కీసర :**

ప్రజాపాలన కార్యక్రమంతో ఆరు గ్యారంటీలను అమలుపరుస్తూ ప్రజలకు భద్రతను, భరోసాను కల్పిస్తాం. ప్రజాపాలన కార్యక్రమ కేంద్రాలను శుక్రవారం పరిశీలించిన మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్. పేద ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పథకం ద్వారా ఆరు గ్యారంటీలను అమలుపరచడంలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అమలు చేసే ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రం సందర్శనలో భాగంగా కీసర మండలం గోదుముకుంట గ్రామం పంచాయతీ కేంద్రాన్ని మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు, ఉపాధ్యక్షులు గ్రామం అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.








రామంతపూర్ డివిజన్ లోని చైతన్య భారతి ప్లే/ హై స్కూల్ లో జరిగిన టాలెంట్ ఎక్స్పెబిషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి ఎక్స్పెబిషన్ వల్ల విద్యార్థుల్లో వున్న టాలెంట్ నీ వెలికి తీయవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకుడు గంధం నాగేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ రామ నర్సయ్య, లలిత, రమేశ్, బాబు యాదవ్, జహంగీర్, పవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**

## అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ




**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా అభయ హస్తం ఆరు గ్యారెంటీ ల కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో ఐఐసిటి కమ్యూనిటీ హాల్లో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు తిరిగి 02 గంటల నుంచి సాయంత్రం 04 గంటల వరకు వారం రోజులపాటు కొనసాగుతుందని, డివిజన్ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, డివిజన్ నాయకులు కరుణాకర్, రాజేందర్ రెడ్డి, వెంకట చారి, శైలజ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా శ్రేయస్సుకు పాటు పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, డిసెంబర్ 29:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్త పథకం ద్వారా ఆరు గ్యారెంటీలను అమలుపరచడంలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం. శుక్రవారం మూడు చింతలపల్లి మండలం జగన్ గూడా లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని ప్రజలందరికీ సంక్షేమ పాలన అందించి ప్రజల మనసు గేలుచుకుంటామని గత ప్రభుత్వంలో ప్రజలు అధికారుల చుట్టూ తిరిగేవారని ఇప్పుడు అధికారులనే ప్రజల వద్దకు పంపించే ప్రభుత్వమని ఆయన అన్నారు. పేద ప్రజల శ్రేయస్సు, సంక్షేమల కోసం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ,ఎంపీపీ హారిక మురళి గౌడ్, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, కార్యదర్శి మోహన్ సింగ్ ,సీనియర్ నాయకులు విష్ణు గౌడ్, మూడు చింతలపల్లి తహసీల్దార్ వాణి రెడ్డి, ఏఈ శ్రీనివాస్ గౌడ్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## భవిష్యత్తు కాంగ్రెస్ దే

- సంక్షేమ పాలనతో ప్రజల మనస్సు గెలుచుకుంటాం
- కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరిక

**జయభేరి, కీసర :**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే భవిష్యత్తు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన అందించి ప్రజల మనస్సు గెలుచుకుంటామని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కీసర మండల్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు, వంగేటి పార్వతి రెడ్డి, గోధుమ కుంట మాజీవసర్పంచ్ అనిత శ్రీనివాస్ లు చేరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు కీసర మండల్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, గ్రామ అధ్యక్షులు, బీసీ సెల్ s. c సెల్, s.t సెల్, మండల్ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాస్ మెచ్చేలా ఆడు మచ్చా..

రవితేజ నటిస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. వచ్చే ఏడాది ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఈ చిత్రంలోని పాటను మేకర్స్ విడుదల చేశారు. కల్యాణచక్రవర్తి సాహిత్యంతో 'ఆడు మచ్చా..' అంటూ సాగే ఈ పాటను దేవ్ జాంద్ స్వరపరచగా, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. గ్రామీణ వేడుకలకు అద్దంపట్టే ఊర మాస్ ఆంథమ్‌గా ఈ పాట ఉంటుందని, ఇందులో రవితేజ గెటప్, డ్రస్సింగ్‌స్టైల్ విభిన్నంగా మాస్ మెచ్చేలా ఉంటాయని, నల్లచొక్కా, ధోతీ ధరించి, మెడలో రుద్రాక్షమాలతో పూర్తిగా రవితేజ కొత్త అవతారం ఈ పాటలో చూస్తారని మేకర్స్ చెపుతున్నారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ పాట సినిమాకే హైలైట్‌గా ఉంటుందని వారు చెబుతున్నారు. అనుపమా పరమేశ్వరన్, కావ్య థాపర్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నవదీప్, మధుబాల ఇతర తారాగణం. ఈ చిత్రానికి మాటలు: మణిబాబు కరణం, కెమెరా: కార్తీక్ ఘట్టమనేని, కమిల్ ప్లాకి, కర్మ్ చావ్లా.



# నీ పద్ధతేం నచ్చలే!

నీకు నచ్చింది ప్రపంచానికి నచ్చాల్సిన పనిలేదు. ప్రపంచానికి నచ్చింది నీకు నచ్చాలని రూల్ లేదు. ఈ సోషల్ మీడియా యుగంలో అందరూ గ్రహించాల్సిన విషయం ఇది. సామాన్యుల పోస్టులకే కౌంటర్లు తప్పడంలేదు. ఇక సెలబ్రిటీల పోస్టుల విషయంలో ఎలా ఉంటుందో ఊహించుకోండి. అందుకే అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి కూడా భయపడుతుంటారు కొందరు సెలబ్రిటీలు. ఇటీవల త్రిష ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నది. మన్సూర్ అలీఖాన్ వివాదంతో సౌత్ ఇండస్ట్రీలో త్రిష ఓ చర్చనీయాంశంగా మారింది. ఇంకా ఆ వివాదం పూర్తిగా సద్దుమణగలేదనే చెప్పాలి. ఇంతలో మరో తలనొప్పిని తెచ్చిపెట్టుకుంది త్రిష. ఇటీవలే ఆమె 'యానిమల్' సినిమా చూసింది. ఆ సినిమా అమ్మడికి తెగ నచ్చేసినట్టుంది. ఆనందం ఆపుకోలేక 'యానిమల్' పోస్టర్‌ని తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసి, 'కల్ట్ మూవీ' అంటూ రాసేసింది. అంతే.. ఇక ఆ సినిమా నచ్చని వాళ్లంతా త్రిషపై దండెత్తారు. 'ఆడవాళ్లు.. హక్కులూ.. ఆత్మాభిమానాలూ అంటూ మాట్లాడతావ్.. ఇలా స్త్రీలను అవమానించేలా తీసిన సినిమాలను మాత్రం పొగిడేస్తుంటావ్.. నీ పద్ధతి ఏం నచ్చ లేదు.' అంటూ విమర్శలు గుప్పించారు. దాంతో ఈ వ్యతిరేకతను తట్టుకోలేక తన ఇన్‌స్టా స్టోరీని తొలగించేసింది త్రిష.





# హొయలొలికించిన తృప్తి డిమ్రీ

యానిమల్‌లో తన యాక్టింగ్ స్కిల్స్, స్టన్నింగ్ లుక్‌తో ప్రేక్షకుల మతి పోగొట్టిన బాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ తృప్తి డిమ్రీ ఇప్పుడు కోట్లాది ప్రేక్షకుల డ్రీమ్ గరల్‌లా మారిపోయింది. డిజైనర్ గౌరవ్ గుప్తా వైట్ పెర్ల్ లెహంగాలో మెరిసిన తృప్తి డిమ్రీ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకునే తృప్తి ఆఫ్ స్క్రీన్‌లోనూ స్టైలిష్ ఫ్యాషన్ ఐకాన్‌గా మెరుస్తోంది. ఇటీవల గౌరవ్ గుప్తా బ్యూటిఫుల్ క్రియేషన్‌లో తృప్తి డిమ్రీ హొయలొలికించింది. ఫైన్ క్రిస్టల్స్, పెరల్స్‌తో కూడిన ఐవరీ లెహంగాలో ది బ్రైడ్ సైడ్ సీజన్ 2 కోసం తృప్తి క్లాసిక్ అవుట్‌ఫిట్‌లో మెరిసింది. డ్రస్‌కు తగిన మేకప్‌తోనూ తృప్తి ఆకట్టుకుంది.



# యష్ జోడీగా సాయిపల్లవి

దక్షిణాది ఇండస్ట్రీలో సాయిపల్లవి పంథా చాలా ప్రత్యేకం. కథాంశాల ఎంపికలో కొత్తదనంతో పాటు తన పాత్రల్లో వైవిధ్యానికి ప్రాధాన్యతనిస్తుంటుంది. ప్రస్తుతం ఈ భామ వరుసగా పాన్ ఇండియా చిత్రాలను అంగీకరిస్తున్నది. రణ్‌బీర్ కపూర్ హీరోగా నితీష్ తివారీ దర్శకత్వంలో రామాయణ ఇతివృత్తంతో తెరకెక్కనున్న చిత్రంలో సాయిపల్లవి సీత పాత్రను పోషించబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. అలాగే నాగచైతన్య తొలి పాన్ ఇండియా చిత్రం 'తండేల్'లో కూడా ఆమే కథానాయికగా నటిస్తున్నది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి మరో ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రంలో హీరోయిన్‌గా ఎంపికైనట్లు తెలిసింది. 'కేజీఎఫ్' సిరీస్ వంటి భారీ విజయాల తర్వాత కన్నడ అగ్ర నటుడు యష్ నటించబోతున్న తదుపరి సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ సినిమా అప్‌డేట్ ఈ నెల 8న రానుంది.. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కబోతున్న ఈ సినిమాలో నాయికగా సాయిపల్లవిని ఎంపిక చేసినట్లు తెలిసింది.



# మనసులకు హత్తుకునే బబుల్‌గమ్

రాజీవ్ కనకాల, సుమ కనకాల దంపతుల కుమారుడు రోషన్ కనకాల హీరోగా పరిచయమవుతున్న సినిమా 'బబుల్‌గమ్'. మానస చౌదరి కథానాయిక. రవికాంత్ పేరేపు దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మహేశ్వరి మూవీస్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని మూడవ గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. 'జానూ...' అంటూ సాగే ఈ పాటను అనంతశ్రీరామ్ రాయగా, శ్రీచరణ్ పాకాల స్వరాలందించారు. జావెద్ అలీ ఆలపించారు. లోతైన సాహిత్యంతో తయారైన ఈ పాట మనసుల్ని హత్తుకుంటుందని, విడుదలైన రెండు పాటలూ శ్రోతల్ని అలరించాయని, ఈ మూడో పాట కూడా అందరికీ నచ్చుతుందని మేకర్స్ నమ్మకం వెలిబుచ్చారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com